# మేమున్నాం.. మీకు తోడుగా

## దీపాలు వెలిగాయోచ్

స్పందనకు పందనం



స్థానిక రేచర్లపేట పచ్చిపాల వారి వీధిలో వీధి దీపం కొన్ని రోజులుగా వెలగట్లేదు. దీనిపై ఆ ప్రాంతానికి చెందిన సంతోష్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలియజేశారు. సమస్యను నగరపాలక సంస్థ ఏఈ సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. వీధి దీపం వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

## బస్సు తిప్పట్లేదు..

**సమస్య:** కాకినాడ నుంచి ఉప్పాడ వెళ్లే బస్సును పాఠశాల సెలవు రోజుల్లో ఆపేస్తున్నారు. పండూరు, గోర్స, కొమరిగిరి, కొత్తపల్లి మీదుగా ఉప్పాడకు ఈ బస్సు రోజుకు రెండుసార్లు తిరుగుతుంది. ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. **- బి.కొండలరావు, ప్రయాణికుడు**

**సమాధానం:** ఉప్పాడ రోడ్డు గుంతల కారణంగా కొన్నిరోజులు నిలుపుదల చేశాం. సోమవారం నుంచి బస్సు పునరుద్ధరిస్తాం. సెలవు రోజుల్లో తిరిగేలా చర్యలు తీసుకుంటాం.

**- ఎంయూవీ మనోహర్, అసిస్టెంట్ కమిషనర్, కాకినాడ డిపో**

## భక్తుల ఇక్కట్లు..

బాల త్రిపుర సుందరి అమ్మవారి దేవాలయంలో దర్శనం కోసం సామాన్య భక్తులు ఇక్కట్లు పడుతున్నారు. స్పెషల్ దర్శనాలు, వీఐపీలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలి. **- స్థానికులు**

-న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

**మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబరు:**

**సాంబమూర్తినగర్: 91548 46719**

పారు. కారుతో పాటు 21 కిలోల గంజాయి, రూ.2,600 నగదు, చరవాణి స్వాధీనం చేసుకున్నామన్నారు. కాకినాడ నగరానికి చెందిన బొడ్డపాటి తేజ కిరణ్, పులపాకాళి కిరణ్ దత్త సాయి, చెవ్వాకుల రేణుక కలిసి పెదబయలు మండలం జామిగుడ సరిహద్దులోని ఒడిశాలో 21 కిలోల గంజాయి కొనుగోలు చేశారు. దీన్ని పినకోట, దేవరాపల్లి మీదుగా కారులో తరలిస్తుండగా పోలీసులకు సమాచారం అందింది. సోదా చేసి పట్టుకున్నామన్నారు. కేసు నమోదు చేసి, నిందితులను చోడవరం కోర్టులో హాజరు పరిచామన్నారు.

## సిగ్నల్ అలంకారప్రాయం..
# చోదకుల ఇష్టానుసారం

కాకినాడ నగరం, గ్రామీణ ప్రాంతాల్లో ప్రధాన కూడలిల్లో ఒకటైన సర్పవరం కూడలి వద్ద ట్రాఫిక్ సిగ్నల్ దీపాలు వెలగట్లేదు. కొన్ని నెలలుగా పనిచేయక అలంకారప్రాయంగా మారాయి. ఇష్టానుసారంగా వెళ్తున్న వాహన దారులతో కూడలి పద్మవ్యూహాన్ని తలపిస్తుంది. ఈ క్రమంలో వాహన రాకపోకలను సరిదిద్దడం ట్రాఫిక్ పోలీసులకు తలకుమించిన భారంగా మారింది. గందరగోళ పరిస్థితుల్లో పలువురు ప్రమాదాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి, సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. - ఈనాడు, కాకినాడ

## కోర్టుకు రావాలని ఇన్‌ఛార్జి వీసీకి నోటీసులు

**గాంధీనగర్, న్యూస్‌టుడే:** జేఎన్‌టీయూకేలోని గ్రంథాలయ విభాగంలో పనిచేస్తున్న దొరస్వామి నాయక్‌కు ప్రొఫెసర్ హోదా వివాదం తారస్థాయికి చేరింది. వివరాల్లోకి వెళ్తే.. తనకు అన్ని అర్హతలు ఉన్నాయని, ప్రొఫెసర్ హోదా ఇవ్వాలని దొరస్వామి గత కొన్నేళ్లుగా కోరుతున్నారు. గత వీసీలు ఈ అభ్యర్థనను తిరస్కరించారు. దీంతో ఆయన 2021లో నేషనల్ కౌన్సిల్ ఫర్ షెడ్యూల్ ట్రైబ్ (ఎన్‌సీఎస్‌టీ)ను ఆశ్రయించారు. దీనిపై సంజాయిషీ ఇవ్వాలని జేఎన్‌టీయూకే అథారిటీ, ఉన్నత విద్యాశాఖను ఎన్‌సీఎస్‌టీ అప్పట్లోనే ఆదేశించింది. దీనిపై కమిటీ వేసి, పాలకమండలిలో తీర్మానించాక హోదా ఇస్తామని అప్పట్లో సంజాయిషీ ఇచ్చారు. ఆ తర్వాత ఎలాంటి పురోగతి లేకపోవడంతో తిరిగి 2023లో ఆయన ఎన్‌సీఎస్‌టీని ఆశ్రయించారు. తాజాగా ఆగస్టులో మరోసారి ఫిర్యాదు చేశారు. ఎన్‌సీఎస్‌టీ దీనిపై స్పందించింది. దిల్లీలోని ట్రైబ్ కోర్టుకు హాజరు కావాలని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి, జేఎన్‌టీయూకే ఇన్‌ఛార్జి ఉపకులపతికి బుధవారం నోటీసులు జారీ చేసింది.

రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, సీహెచ్. రాజ్‌కుమార్‌లు తెలిపారు. యుద్ధంలో వేలమంది చిన్నారులు, మహిళలు చనిపోయారన్నారు. సుమారు 20 లక్షల మంది నిరాశ్రయులయ్యారన్నారు. యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ శాంతిని కోరుకునే వారంతా రావాలన్నారు.

# ఆహ్లాదం ఆవిరి

అలసిపోయిన నగరజీవికి ఉద్యానాలు ఉల్లాసాన్ని ఇస్తాయి. అలాంటి ఉద్యానాలు కనీస నిర్వహణ లేక వెలవెలబోతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే కాకినాడ సినిమా రోడ్డులోని సంతచెరువు ఉద్యానంలో సమస్యలు తిష్ఠ వేశాయి. నగరం నడిబొడ్డున ఉండటంతో చాలామంది



వ్యాయమ పరికరాలు

ఇక్కడకు రోజూ వస్తుంటారు. పూర్తిస్థాయిలో సదుపాయాలు లేక నగరవాసులు ఉసూరుమంటున్నారు. చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఉంటుంది. దీనికి ఎలాంటి రక్షణ ఏర్పాట్లు లేకపోవడంతో పొరపాటున అందులో



చెరువు చుట్టూ రక్షణ లేకుండా ఇలా..



వేలాడుతున్న విద్యుత్తు తీగలు

పడిపోయే ప్రమాదం ఉంది. గతంలో పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాటు చేసిన ఆటపరికరాలన్నీ మూలకు చేరాయి. మంచినీరు సదుపాయం పూర్తిస్థాయిలో లేదు. పలు

పేరు: సంతచెరువు ఉద్యానం
వచ్చే ప్రాంతాల వారు: పెద్ద మార్కెట్, చిన్న మార్కెట్, సూర్యనారాయణపురం, మెయిన్ రోడ్డు, సినిమారోడ్డు, రాగంపేట, జ్యోతుల మార్కెట్‌కు వచ్చేవారు
రోజుకు వచ్చేవారు: సుమారు 400 మంది
ఆదివారం వచ్చేవారు: సుమారు 600 మంది

వ్యాయామ పరికరాలు మరమ్మతులకు గురై నిరుపయోగంగా ఉన్నాయి. చెరువు చుట్టూ ఉన్న విద్యుత్తు స్తంభాలకు విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. కార్పొరేషన్ అధికారులు స్పందించి, ఉద్యానాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్

**NOTIFICATION FOR FACULTY RECRUITMENT**
PROFESSORS, ASSOCIATE PROFESSOR & ASSISTANT PROFESSORS
Eligibility : M.Tech & PhD in Computer Science with relevant specialization
Courses :
B.Tech & M.Tech in
CSE - Artificial Intelligence
CSE - Data Science
CSE - Cyber Security
CSE - Machine Learning
Walk in on - 14th Oct. 2024
Mail: Principal@kietgroup.com
Cc Mail: Chairman@kietgroup.com,
Also whatsapp application to:
9090337777, 9090887777
KAKINADA INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY
KAKINADA INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY-II
KAKINADA INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY FOR WOMEN
Approved by AICTE, New Delhi, Affiliated to JNTU KAKINADA
Address : KORANGI, KAKINADA, Kakinada District, Andhra Pradesh - 533461.

(c) eenadu